గ్రాసిం సేవలు అభినందనీయం

కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



వడిశలేరులో కళావేదిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

రంగంపేట: నియోజకవర్గంలో గ్రాసిం ఇండస్ట్రీస్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఈలకొలను, వడిశలేరు గ్రామాల్లో ఎస్సీ, అరుంధతీ, యాదవ, కాపు సామాజిక వర్గాలకు సంస్థ ఆర్థిక సహకారంతో నిర్మించిన నాలుగు కళావేదికలను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఆయా సామాజిక వర్గాల వారు కమ్యూనిటీ భవనాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఇక్కడే కాకుండా నియోజకవర్గంలో 30 చోట్ల సంస్థ యాజమాన్యం కమ్యూనిటీ భవనాలు, 2 వాటర్ ట్యాంకులను నిర్మించిందని చెప్పారు. వడిశలేరులో నీటి సమస్యను అధిగమించడానికి వాటర్ ట్యాంకు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సీఎస్ఆర్ నిధులు తొలుత అనపర్తి నియోజకవర్గానికి ఉపయోగించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరామని, ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఇందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, గ్రాసిం యాజమాన్యం, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయేలు, సొసైటీ చైర్మన్ పోతుల బులివీర్రాజు, సర్పంచ్‌లు కొల్లాటి శ్యామలావతి, సీహెచ్ సత్యనారాయణ, కన్వీనర్ నలమాటి భీముడు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ఝాన్సీ

బిక్కవోలు: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఎంపీడీఓ జేఏ ఝాన్సీ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సచివాలయ బోర్డులను సిద్ధంగా ఉంచాలన్నారు. గ్రామంలో ఇంటి పన్నులు వేగంగా వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ బి.భవాని పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల కట్టడికి పటిష్ట చర్యలు

కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీష్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీష్

సీటీఆర్ఐ(రాజమహేంద్రవరం): జిల్లాను డ్రగ్స్ వినియోగ రహితంగా తీర్చిదిద్దడంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం, సహకారం అవసరమని కలెక్టర్ మాధవీలత అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ మాధవీలత, ఎస్పీ జగదీష్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి జాతీయ ఔషధ డిమాండ్ తగ్గింపు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను విక్రయించేవారిపై కేసులు నమోదు చేయడంతోపాటు ఆస్తులను, వారి బంధువుల ఆస్తులను కూడా జప్తు చేస్తామని పేర్కొన్నారు. తరచుగా దాడులు నిర్వహించాలన్నారు. ఎంట్రీ పాయింట్లయిన గోకవరం, బూరుగుపూడి, కొవ్వూరు, రాజానగరం తనిఖీ కేంద్రాలు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. డ్రగ్ డిటెక్షన్ సెంటర్, అడిషనల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు పండిస్తున్న, వినియోస్తున్న ప్రాంతాలను గుర్తించి నియంత్రణ పద్ధతులు సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. వీటికి సంబంధించి వివరాలు తెలియజేయాలన్నారు. తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. నగదు పురస్కారం కింద రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు అందిస్తామన్నారు.

ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ గంజాయి అమ్మకాలు, వినియోగాన్ని నిరోధించేందుకు చేపడుతున్న చర్యలను వివరించారు. పోలీసింగ్ బలోపేతం చేశామన్నారు. జిల్లాలో నాలుగు కేసులు నమోదయ్యాయన్నారు. ఆరు వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.3.98 లక్షల ఖరీదు గల 79.650 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేసిన 19 మంది నిందితుల్లో 17 మంది ఏపీకి చెందినవారన్నారు. సమావేశంలో ఎస్ఈబీ అధికారి సోమ శేఖర్, జిల్లా ఫారెస్ట్ అధికారి నాగరాజు, ఎన్‌ఫోర్స్ మెంట్ సూపరింటెం డెంట్ రాంబాబు, డీఈవో. అబ్రహం, ఆర్టీసీ డీఎం ఎస్‌కే. షబ్నం, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావుతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు విద్యార్థినుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉప విద్యాశాఖాధికారి నారాయణ

కడియం: 'చేనేత ఉత్సవ్'లో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో కడియం ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. పదో తరగతి విద్యార్థి తాండ్ర హేమ వక్తృత్వంలో ప్రథమ, గెడల విజయలక్ష్మి వ్యాసరచనలో తృతీయ స్థానం సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని రాజమహేంద్రవరం ఉప విద్యాశాఖాధికారి నారాయణ తెలిపారు. విజేతలకు ఉప విద్యాశాఖాధికారి ఈవీవీఎస్ఎస్ఎస్‌వీఎల్ నారాయణ పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణను అభినందించారు. పాఠశాల హెచ్‌ఎం టి.సత్యనారాయణ, పాఠశాల చైర్‌పర్సన్ ఎస్.లక్ష్మి, ఉపాధ్యాయులు చిన్నారులకు అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

రాజమహేంద్రవరం సిటీ: ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ‘స్పందన’ కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి మొత్తం 20 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు, సిబ్బంది జవాబుదారీ తనంతో పనిచేయాలని ఆదేశించారు. హౌసింగ్, రోడ్లు, డ్రైనేజీలు, పింఛను, టిడ్కో ఇళ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు తదితర అంశాలపై వినతులు వచ్చాయన్నారు. మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, సిటీ ప్లానర్ జీవీ ఎస్ఎస్ మూర్తి, ఎస్ఈ జి.పాండురంగారావు, నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుస్పందన పురస్కారం ప్రదానం



గురుస్పందన పురస్కారం స్వీకరిస్తున్న వీరవేణి

కడియం: స్థానిక ఏవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లిషు)గా పనిచేస్తున్న బి.సువర్ణవేణి విద్యారంగంలో చేస్తున్న విశేష కృషికి గురుస్పందన పురస్కారం లభించింది. ఆదివారం ఏలూరులో ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు అందించారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, ఏలూరు జిల్లా డీఈఓ శ్యామ్‌సుందర్, ఈదా ఫౌండేషన్ చైర్మన్ శామ్యూల్‌రెడ్డి చేతులమీదుగా సువర్ణవేణి పురస్కారం అందుకున్నారు. ఆమెను పాఠశాల హెచ్‌ఎం జె.సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి



అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ సుగుణ

సీటీఆర్ఐ: ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు త్వరితగతిన నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని కోనేరు రంగారావు కమిటీ డివిజన్ తహసీల్దార్ డి.సుగుణ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఆర్డీఓ తరఫున కేఆర్‌సీ తహసీల్దార్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, సివిల్ సప్లయిస్, శానిటేషన్, పోలీస్ తదితర అంశాలకు సంబంధించి తొమ్మిది అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందన నిర్వహిస్తుందని సుగుణ అన్నారు. ఆర్డీఓ కార్యాలయ పరిపాలనాధికారి జీఏఎల్ఎస్ దేవి, వివిధ శాఖల డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలతో మేలు

గోకవరం: గాదెలపాలెం గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. వైద్య శిబిరానికి గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు. ఎమ్మెల్యే వారికి మందుల కిట్లు అందజేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గాదెలపాలెంలో సోమవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి తిరిగి పట్టం కట్టాలని కోరారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, మండలాధ్యక్షుడు పాటి రాంబాబు, సర్పంచ్ కమ్మిల అచ్చిబాబు, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి రాంబాబు(రెడ్డి), టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, నాయకులు పెద్దాడ వెంకన్నదొర, గునిపే ఏడుకొండలు, కుంచే శివాజీ, ఆకాశపు వెంకన్న, దుక్కర దత్తుడు, యర్రంశెట్టి ప్రసాద్, కమ్మిల రాజా, కమ్మిల వీరబాబు, ఉప సర్పంచ్ దేవరశెట్టి సత్యన్నారాయణ, కోనా రామకృష్ణ, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.


గాదెలపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

మధురపూడి: కోరుకొండ మండలం బుచ్చెంపేట సచివాలయ ఆవరణలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని తహసీల్దార్ పాపారావు ప్రారంభించారు. సుమారు 535 మంది రోగులకు సేవలు అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల గ్రామాలకు వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. దోసకాయలపల్లి, కోరుకొండ పీహెచ్‌సీల వైద్యులు కోటేశ్వరరావు, రవిచంద్ర రోగులకు పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. 10 మందిని మెరుగైన వైద్యం నిమిత్తం కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించారు. ఈఓపీఆర్డీ మహేశ్వరప్రతాప్, సిబ్బంది ఐ.వశిష్ట పాల్గొన్నారు.

అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

పెదపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యమని తహసీల్దార్ టి.సుభాష్ అన్నారు. పెదపూడిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామాల్లో ఈ కార్యక్రమం ముగిసిందని, దీనికి విశేష స్పందన లభించిందన్నారు. మండలంలో 8,562 మందికి మెరుగైన వైద్యం అందించారని వివరించారు. ఈ శిబిరంలో 111 మందికి మెరుగైన వైద్యం, శస్త్ర చికిత్సల కోసం ఉన్నత ఆస్పత్రులకు రిఫర్ చేశారని వివరించారు. శిబిరంలో ఐదుగురు వైద్య నిపుణులు 413 మందిని పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి, ఎంఈఓ-2 సీవీవీ సత్యనారాయణ, సచివాలయ కార్యదర్శి మన్యం శ్రీనువాసు చౌదరి, వీఆర్వో చండి, సొసైటీ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు కాకర సాయిబాబు, కోరా బాబీ, వైఎస్సార్ సీపీ రైతు విభాగం మండల కన్వీనర్ మార్ని వెంకట్రావు, గ్రామ కన్వీనర్ మీసాల నాగారాజు, సొసైటీ మెంబర్ పందిరి సూర్యప్రకాష్, కాకినాడ జిల్లా సత్యసాయిబాబా సేవా సమితి చైర్మన్ యార్లగడ్డ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.


బుచ్చెంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం


శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ సుభాష్

'స్ఫూర్తి' సేవలు అభినందనీయం

ధవళేశ్వరం: స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జియోన్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు బెన్నిబాబు అన్నారు. ట్రస్ట్ నాల్గో వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ధవళేశ్వరం కంచర్‌లైన్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి బెన్నిబాబు, కార్యదర్శి ఐడీబీ సుగంధి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెన్నిబాబు మాట్లాడుతూ నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్న స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్, సత్య దంపతులను అభినందించారు. పోసికుమార్ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా సేవలకు సహకరించిన దాతలు జి.జయకుమార్, జి.జయప్రద, జి.నాగార్జున, జి.శ్రావ్య తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎం.సత్య, సూరంపూడి మాణిక్యాలరావు, కేవీఆర్ సాగర్, బసనబోయిన దుర్గ తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న సుగంధి, బెన్నిబాబు తదితరులు

దైవనామ స్మరణతో ఆనందమయ జీవితం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): నిరంతర దైవనామ స్మరణతో ఆనందమయ జీవితాన్ని గడపడానికే శ్రీసత్యసాయి భజనామృత కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టామని శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు చెప్పారు. ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం ఆల్కాట్ గార్డెన్, శ్రీసత్య సాయి సమాజ సేవా కేంద్రంలో 108 గంటల భజన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాబా శత జయంత్యుత్సవాలను పురస్కరించుకుని 108 కోట్ల లిఖిత నామ యజ్ఞాన్ని, ప్రేమ తరువు కార్యక్రమంలో మొక్కల నాటడం ప్రారంభించామని, వచ్చే నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 12వ తేదీ సాయంత్రం 6 గంటల వరకూ విశ్వశాంతి కోసం శ్రీసత్యసాయి ప్రపంచవ్యాప్త అఖండ నామ సంకీర్తన నిర్వహించనున్నామన్నారు. ఈ నెల 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో రాష్ట్ర యువజన సమ్మేళనానికి అనూహ్య స్పందన లభించిందని, శ్రీసత్యసాయి సేవా సంస్థల మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ చైతన్య సందేశం యువకులను ఉత్తేజపరిచిందన్నారు. బాబా సూచించిన సమాజ సేవా కార్యక్రమాలను ఈ రెండేళ్లలో మరింత విస్తృతం చేస్తామన్నారు. తొలుత కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు, శ్రీసత్యసాయి గురుకులం కరస్పాండెంట్ అయోధ్యల శ్యాంసుందర్ ప్రారంభించారు. అనంతరం జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. భజన నిర్వాహకుడు నిడదవోలు సూరిబాబును, వారి వాయిద్య బృందాన్ని ఘనంగా సత్కరించారు. శ్రీసత్య సాయి గురుకులం కమిటీ సభ్యుడు టి.సోమసుందర రెడ్డి, జిల్లా ఆధ్యాత్మిక విభాగ సమన్వయకర్త ఎస్‌వీ సాయిరాం, వేదాధ్యయన సమన్వయకర్త ఆకెళ్ల ప్రసాద్, సేవాదళ్ సమన్వయకర్తలు బి.రామలక్ష్మి, ఎం.రోహిణి కుమార్, విద్యావిభాగ సమన్వయకర్తలు ఎల్.శ్రీనివాసరాజు, ఎం.సాయి నిహారిక, జోనల్ కన్వీనర్లు సీహెచ్ త్రిమూర్తులు, బి.విజయసాయి, సబ్‌జోన్ కన్వీనర్లు ఎం.వీర్రాజు, ఎం.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.


108 గంటల శ్రీసత్య సాయి భజనామృత కార్యక్రమంలో భక్తులు





మా ప్రియతమ నేత,
మా పాలమూరు ముద్దుబిడ్డ
డా॥ సూరిబాబు గార్కి
62వ జన్మదిన శుభాకాంక్షలు



గర్వమెరుగని యోగి...
అధర్మం అంటని కర్మయోగి...
అవినీతి పాలిట సింహస్వప్నం
అందరికీ అభివృద్ధి ఫలాలు అందించి
ప్రజాహృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన
మా ప్రియతమ శాసనసభ్యులు శతవసంతాల
జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ...

అనపర్తి శాసనసభ్యులు
డా॥ సత్తి సూర్యనారాయణరెడ్డి M.B.B.S., M.S.,గార్కి
జన్మదిన శుభాకాంక్షలు

రామారెడ్డి ఎగ్ ట్రేడర్స్ మేః పాః సత్తి రామారెడ్డి M.E., అనపర్తి	గుడాల ధనలక్ష్మి వెంకట్రావు సర్పంచ్, పాలమూరు	అంసూరి సూర్యనారాయణ (బుజ్జి) ఎంపిపి, అనపర్తి	సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి అనపర్తి జడ్‌పిటిసి	సత్తి కనకారెడ్డి ఎంపిటిసి-1, 99631 82342	సత్తి వీర్రాఘవరెడ్డి మాజీ సర్పంచ్, సెల్ : 9440 229 149
వెంకట్రామా పౌల్ట్రీ మేః పాః సత్తి రామారెడ్డి M.E., మేడపాటి గంగిరెడ్డి దుప్పలపూడి	మేడపాటి గంగిరెడ్డి మాజీ సర్పంచ్, 9346627900, 9849327900	గుడాల వీరవెంకట రామ్‌కుమార్ మాజీ సర్పంచ్, సెల్ : 96189 23919	గుడాల మాచరరావు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు, చినపాలమూరు	తాడి సుబ్బారెడ్డి సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్‌పర్సన్ సెల్ : 98661 28166	పోతంశెట్టి విశ్వనాధరెడ్డి (ఈశ్వరరెడ్డి) పోతంశెట్టి గంగిరెడ్డి (బుజ్జి) 9490351959, 9849928489, అనపర్తి
సప్తగిరి పౌల్ట్రీ మేః పాః సత్తి రామారెడ్డి M.E., మేడపాటి గంగిరెడ్డి బలభద్రపురం	డా॥ సత్తి శ్రీనివాసరెడ్డి M.D., D.M., కార్డియాలజిస్ట్, గ్లోబల్ హాస్పిటల్, ఎల్.బి.నగర్, హైదరాబాద్. సెల్ : 98496 99179 సత్తి మధుసూదనరెడ్డి M.Com., M.C.A., S/o.చిన గంగిరెడ్డి, పాలమూరు. 94408 92789	సత్తి వీర్రాఘవరెడ్డి ది అనపర్తి డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ సొసైటీ ఛైర్మన్, 89855 67952	తమలంపూడి వీరయ్యమ్మ ఆదిరెడ్డి విష్ణాలయం ఛైర్మన్, 9505539139	తమలంపూడి తాతారెడ్డి బ్రదర్స్ పెడపర్తి. 98494 00679	నల్లమిల్లి వెంకటరెడ్డి విశాఖపట్నం. 98492 83466
A.R.ఫిష్ ప్రొడక్ట్స్ వాండ్రం, ఉండి మండలం. ప॥గో॥జిల్లా మేః పాః ద్వారంపూడి నారాయణరెడ్డి ఎస్‌విఎస్‌వి ప్రసాదరెడ్డి	మండ శ్రీచందురెడ్డి 1వ వార్డు మెంబరు	కర్రి సుకన్య గంగా ప్రసాదరెడ్డి 2వ వార్డు మెంబరు	నల్లమిల్లి శేషాయమ్మదేవిరెడ్డి 3వ వార్డు మెంబరు	కర్రి మాధవిశ్రీనివాసరెడ్డి 4వ వార్డు మెంబరు	కొవ్వూరి సాంబశివారెడ్డి 8వ వార్డు మెంబరు
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర హైజినిక్ ఫుడ్స్ ప్రై. లిమిటెడ్ శ్రీ వీరవెంకట సత్యనారాయణ రైస్‌మిల్లు - బిక్కవోలు మేః డైః సత్తి శ్రీనివాసరెడ్డి డైః నల్లమిల్లి సూర్యనారాయణరెడ్డి	సత్తి ముసలారెడ్డి 9వ వార్డు మెంబరు	శీరం రాజు 14వ వార్డు మెంబరు	సత్తి సత్యనారాయణరెడ్డి సత్తి సత్తిరెడ్డి S/o.వెంకటరెడ్డి. 9949412555, 9866737533	సత్తి వీర్రాఘవరెడ్డి సత్తి గంగిరెడ్డి	కొవ్వూరి వెంకటరెడ్డి (స్టీల్ కొట్టు రెడ్డి) Ex.ఎంపిటిసి మెంబర్. 9494687777
శ్రీ లక్ష్మీ ప్రసన్న పేపర్ మిల్స్ లిమిటెడ్ ఫోన్: 08857-227427	మండ నాగిరెడ్డి S/o.కృష్ణారెడ్డి, 98489 13156	సాయన వెంకట నరసింహమూర్తి S/o.సూరిబాబు, 9492917872	తాడి సతీష్ రెడ్డి S/o. సత్యనారాయణరెడ్డి, 9652893444	కొవ్వూరి చిరంజీవిరెడ్డి కొవ్వూరి సూరారెడ్డి కొవ్వూరి రామకృష్ణారెడ్డి	తాడి సుబ్బారెడ్డి S/o.కనకయ్య సెల్ : 9247813999
M.G.R.రైస్ ఇండస్ట్రీస్ మేః పాః కర్రి చక్రవర్తి 08857-227477, 227515	శ్రీ మణీంధర్ మెడికల్స్ మసీదు పక్కన, నల్ల కాలువ వంతెన వద్ద, అనపర్తి. సెల్ : 98561 78999	నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (మందులషాపు) S/o.గంగిరెడ్డి, సెల్ : 9618413333	సత్తి వెంకటరెడ్డి సత్తి రామారెడ్డి (మందులషాపు రాము) 99597 82727, 9652827666	కర్రి రామకృష్ణారెడ్డి ఎల్ఐసి ఏజెంట్ 99512 98986	సత్తి తాతారెడ్డి ఛైర్మన్ క్లబ్ మెంబర్, పాలమూరు 94402 29154
శ్రీ అయ్యప్ప రైస్ ఇండస్ట్రీస్ 08857-226188, 227188	సత్తి రాజశేఖర్‌రెడ్డి సత్తి గౌతమ్‌రెడ్డి S/o.అమ్మిరెడ్డి	సత్తి సుబ్బారెడ్డి S/o. అంజనేయరెడ్డి ద్వారంపూడి మంగిరెడ్డి S/o. సుబ్బారెడ్డి	సత్తి వీర్రాఘవరెడ్డి S/o. కొప్పవరం రామన్నగారి రెడ్డి, 9573618846	కొవ్వూరి గంగిరెడ్డి S/o.సుబ్బిరెడ్డి, 9989960072	మల్లిడి వీర్రాఘవరెడ్డి ఓంశక్తి సత్సంగం అధినేత, 95533 22108
వీరభద్రేశ్వర రా & రాయిల్డ్ రైస్‌మిల్లు మేః పాః సత్తి రామిరెడ్డి ఫోన్: 08857-226333, 226444	గొలుగూరి మూలారెడ్డి కర్రి శ్రీనివాసరెడ్డి కర్రి వీరభద్రారెడ్డి S/o. సత్తిరెడ్డి	తాడి ఆదినారాయణరెడ్డి తాడి విజయశేఖర్‌రెడ్డి (బ్రదర్స్) S/o. గంగిరెడ్డి. సెల్ : 95159 36666	సత్తి వెంకటరెడ్డి సత్తి రామకృష్ణారెడ్డి 98497 57778	ద్వారంపూడి గంగిరెడ్డి, ద్వారంపూడి సోమిరెడ్డి S/o. వెంకటరెడ్డి, 98662 92625, 98497 38999	సత్తి వీర వెంకట సత్యనారాయణరెడ్డి సత్తి రామారెడ్డి S/o. వెంకటరెడ్డి, 97040 74799
ద్వారంపూడి మంగిరెడ్డి (DMR) S/o. వెంకటరామారెడ్డి, 98491 36344	తాడి శ్రీనివాసరెడ్డి S/o.లచ్చారెడ్డి, సెల్ : 8186911888	D.S.N.REDDY (బుజ్జి) విజయ ఫైనాన్స్ చోడవరం, విశాఖజిల్లా	సత్తి సత్యనారాయణరెడ్డి (దత్తుడు) S/o. అమ్మిరెడ్డి, సెల్ : 94411 42486	సత్తి గంగాభవానీ వెంకటరెడ్డి 2వ వార్డు పంచాయితీ మాజీ మెంబర్, 9989032567	తాడి బ్రహ్మరెడ్డి (చిన్ని) S/o. రామారెడ్డి
అంసూరి నాగమల్లేశ్వరరావు S/o. వెంకటరమణ, చిన్న పాలమూరు	ద్వారంపూడి వెంకట గోపాలరెడ్డి ద్వారంపూడి నాగిరెడ్డి S/o.ఆదిరెడ్డి	సత్తి శ్రీనివాసరెడ్డి (పోలీస్ శ్రీను) పడాల వెంకటరెడ్డి (బుజ్జి) ఎన్‌టిఆర్ కాలనీ	కర్రి అచ్చిరెడ్డి S/o. వీర్రెడ్డి. 98669 76225	కర్రి సత్తిరెడ్డి S/o. వీర్రెడ్డి. 9000 42 8888	కర్రి పెద వెంకటరెడ్డి కర్రి చినవెంకటరెడ్డి 99898 43469, 99896 12245
తాడి నాగిరెడ్డి S/o.అమ్మిరెడ్డి 98495 22082	తాడి నరేంద్రరెడ్డి తాడి అర్జునరెడ్డి బ్రదర్స్ అనపర్తి మండల సోషల్ మీడియా కన్వీనర్ సెల్ : 94938 36555, 92983 56444	సత్తి సత్తిరెడ్డి S/o.బాపిరెడ్డి ల్యాండ్‌లార్డ్. సెల్:99637 96419	తాడి వెంకటరెడ్డి తాడి సుబ్బారెడ్డి (బ్రదర్స్) S/o. దుర్గారెడ్డి	కాండ్రేగుల శ్రీనివాస్ S/o. వీరన్న, 99632 03571	మల్లిడి రామారెడ్డి S/o. ఆదిరెడ్డి 98662 29693
సత్తి ఈశ్వరరెడ్డి S/o. వెంకటరెడ్డి 99598 28335	సత్తి నాగిరెడ్డి S/o.రామాంజనేయ రెడ్డి 9000872555	తాడి సత్యనారాయణరెడ్డి (అబ్బుస్) పడాల వీర్రెడ్డి MGR రైస్‌మిల్	కంచర్ల వీరభద్రరావు కంచర్ల కిరణ్‌కుమార్ S/o.సత్యనారాయణ	సత్తి చినవెంకటరెడ్డి విశాఖపట్నం 98483 92939	సత్తి ఆదినారాయణరెడ్డి S/o. నాగిరెడ్డి 99494 95699
సత్తి సత్యనారాయణరెడ్డి S/o. ముసలారెడ్డి 95533 38336	మల్లిడి నాగిరెడ్డి శ్రీమతి శ్యామల 99483 02082	సత్తి సూర్యమంగిరెడ్డి 95229 75555	సత్తి అమ్మిరెడ్డి S/o. కనకయ్య 9963658477	కర్రి శ్రీనివాసరెడ్డి, సెల్ : 99492 29599 కర్రి వీర వెంకట సత్యనారాయణరెడ్డి కర్రి నరేష్‌రెడ్డి (USA) పాలమూరు	సత్తి కొండారెడ్డి (S.K.R.బ్రదర్స్) S/o.చంద్రారెడ్డి. 9949131931
సత్తి గంగిరెడ్డి (అబ్బులు) S/o.సూరారెడ్డి. 99084 55401	సత్తి వెంకటరెడ్డి (వెంకులు) S/o.సూరారెడ్డి. 96523 87008	సత్తి అమ్మిరెడ్డి (దొరబాబు) సొసైటీ డైరెక్టర్. 98495 99856	కర్రి వెంకటరెడ్డి (బుజ్జి) అనపర్తి. 99891 55888	ఉమారుద్ర స్టోర్స్ మేః పాః సత్తి వెంకట సూర్యనారాయణరెడ్డి సత్తి కనకారెడ్డి, MPTC 98492 36487, 99631 82342	సత్తి సూరారెడ్డి, ఉపసర్పంచ్ సత్తి వెంకటరెడ్డి (బ్రదర్స్) 95531 75555, 95532 75555

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్‌): సమాజంలో ప్రతి పౌరుడు అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని విజిలెన్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఇన్‌చార్జి ఎస్పీ కె.కుమార్‌ అన్నారు. సోమవారం స్థానిక విజిలెన్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో విజిలెన్స్‌ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కుమార్‌ మాట్లాడుతూ సోమవారం నుంచి నవంబర్‌ 5వ తేదీ వరకూ అవినీతి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆర్థిక, రాజకీయ, సాంఘిక అభివృద్ధికి అవినీతి పెద్ద అవరోధంగా మారిందన్నారు. ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేట్‌ రంగ సంస్థలు సమష్టి కృషితో అవినీతి నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. దీనిపై అంతా కలిసికట్టుగా పోరాడి సమసమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్ర విజిలెన్స్‌ కమిషన్‌ ఈ సంవత్సరం విజిలెన్స్‌ అవగాహన వారోత్సవాలలో 'అవినీతి వద్దని చెబుదాం– జాతికి అంకితమవుదాం' అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ పి.ముత్యాలనాయుడు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





సీఎం జగన్‌ పాలన సువర్ణాధ్యాయం

- వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీదే విజయం
- ఎంపీ మార్గాని భరత్‌రామ్‌



ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్‌

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి సువర్ణాధ్యాయం వచ్చిందని, వచ్చే ఎన్నికల్లోనూ ఆయనకు తిరిగి పట్టంకట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఎంపీ మార్గాని భరత్‌రామ్‌ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై సోమవారం స్థానిక చందా సత్రంలో అవగాహన సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర విభజన కారణంగా అన్నివిధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గత టీడీపీ అన్నివిధాలా మరింత వెనక్కి తీసుకెళ్లిందన్నారు. కొత్తగా ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్‌లో చంద్రబాబుకు అధికారం ఇస్తే రాష్ట్రాభివృద్ధిని విస్మరించి ఖజానా ఖాళీ చేశాడన్నారు. అమరావతి ఓ భ్రాంతిగా, ఏపీకి జీవనాడి అవుతుందనుకున్న పోలవరానికి నాడి లేకుండా అన్ని రంగాలను నిర్వీర్యం చేశాడన్నారు. అన్నిరకాలా నష్టపోయిన ఏపీలో వైఎస్సార్‌ సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగనన్న తన అసమాన ప్రతిభ, రాజకీయ పరిజ్ఞానంతో అద్భుతమైన పాలన అందిస్తున్నారన్నారు. ఒకవైపు సంక్షేమ యజ్ఞం, మరోవైపు అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో గణనీయమైన, విప్లవాత్మకమైన మార్పులు, అభివృద్ధి చేసి చూపారన్నారు.

సమర్థపాలనకు నిర్వచనం

సమర్థవంతమైన పాలనకు సరైన నిర్వచనం చూపిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని ఎంపీ భరత్‌రామ్‌ అన్నారు. ఒకరిని చూసి పాలన, హామీలు ఇవ్వడం కాకుండా తనదైన ముద్రతో యావత్‌ భారతదేశం మన రాష్ట్రాన్ని చూసేలా చేసిన సమర్థుడైన నేత సీఎం జగనన్న అని కొనియాడారు. గత టీడీపీ పాలనలో లోటుపాట్లను సరిచేస్తూ అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. మళ్లీ జగనన్న రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలన్నది ఆంధ్రా ప్రజల కోరిక అన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు కుమ్మక్కై అధికారం కోసం పాకులాడుతున్నాయన్నారు. రూ.కోట్లు మింగి చంద్రబాబు జైలులో ఉండగా, దీనినే సానుభూతి ఓట్లుగా మార్చుకునేందుకు ఆ రెండు పార్టీలూ ప్రయత్నిస్తున్నాయన్నారు. అయితే ప్రజలకు వీరి నాటకాలన్నీ తెలుసని, వైఎస్సార్‌ సీపీ శ్రేణులంతా ఈ విషయాలను అందరికీ వివరించాల్సిన అవసరం ఉందని భరత్‌రామ్‌ పిలుపునిచ్చారు. పార్టీ సిటీ కోఆర్డినేటర్‌ డాక్టర్‌ గూడూరి శ్రీనివాస్‌ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చి అన్నివర్గాలకు సీఎం జగన్‌ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సంక్షేమానికి చిరునామాగా జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తారన్నారు. అందుకే ప్రజలంతా మళ్లీ జగన్‌ సీఎం కావాలంటూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. సమావేశంలో నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, క్లస్టర్‌ అధ్యక్షురాలు పోలు విజయలక్ష్మి, క్లస్టర్‌ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, మాజీ కార్పొరేటర్‌ మానే దొరబాబు, డివిజన్‌ ఇన్‌చార్జులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేయండి: ఎస్పీ



ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ జగదీష్‌

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్‌): స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం వర్చువల్‌ విధానంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. జూమ్‌ వీడియో కాన్ఫరెన్స్‌ ద్వారా జిల్లాలోని అన్ని పోలీస్‌ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ ఇన్‌స్పెక్టర్లు, డీఎస్పీలు పాల్గొనగా జిల్లా ఎస్పీ పి.జగదీష్‌ బాధితుల ఫిర్యాదులు స్వీకరించారు. బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకుని, వెంటనే సంబంధిత స్టేషన్‌ పోలీస్‌ అధికారులతో మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లా నలుమూలల నుంచి 37 మంది వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని ఎస్పీకి ఫిర్యాదులు అందించారు. సివిల్‌ కేసులు 17, కుటుంబ సమస్యలపై 8, ఇతర కేసులపై 12 ఫిర్యాదులు స్వీకరించారు. అనపర్తి పోలీస్‌ స్టేషన్‌ పరిధి కుతుకులూరు గ్రామం నుంచి ఒక వ్యక్తి వచ్చి తాను సెకండ్‌ హ్యాండ్‌ కారు కొనుగోలు నిమిత్తం నగదు అడ్వాన్స్‌గా ఇచ్చానని, డబ్బులు తీసుకుని ఇప్పుడు ఆ కారును వేరే వాళ్లకి అమ్మేశాడని, తనకు న్యాయం చేయాలని కోరాడు. సమిశ్రగూడెం పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో తన రెండో కుమారుడు గత నెలలో ఇంటి నుంచి బయటకు వెళ్లి అప్పటి నుంచి కనిపించడం లేదని ఓ వ్యక్తి అర్జీ ఇచ్చారు. కోరుకొండ పోలీస్‌ స్టేషన్‌ పరిధి కోటికేశవరంలోని తన ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగిలించారని ఒక మహిళ ఫిర్యాదు అందించారు. తన భర్త అక్రమ సంబంధం పెట్టుకొని తనను, తన కుమారుడిని వేధిస్తున్నాడని రాజమహేంద్రవరం మూడో పట్టణ పోలీస్‌ స్టేషన్‌ పరిధికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. ఈ స్పందనలో అడిషనల్‌ ఎస్పీ (అడ్మిన్‌) ఎస్‌ఆర్‌ రాజశేఖర్‌ రాజు, అడిషనల్‌ ఎస్పీ (క్రైమ్‌) జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఫొటో స్టూడియోలో చోరీ

బిక్కవోలు: మండలంలోని బిక్కవోలు వంతెన వద్ద ఓ ఫొటో స్టూడియోలో చోరీ జరిగింది. ఎస్సై పి.బుజ్జిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. బిక్కవోలు వంతెన సమీపంలోని బాబా గుడి వద్ద ఎదురుగా ఉన్న వెన్నెల ఫొటో స్టూడియోలో ఆదివారం రాత్రి దొంగలు చొరబడ్డారు. తలుపు తాళం పగులగొట్టి, లోనికి వెళ్లిన దొంగలు సుమారు రూ.10 వేల నగదు, కెమెరాను దొంగిలించారు. ఈ మేరకు స్టూడియో యజమాని అడపా వెంకన్న పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు.



ఆర్థిక లావాదేవీలపై విచారణ జరిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న గౌతమీ జీవకారుణ్య సంఘ చైర్మన్‌ కొండబాబు

ప్రకాశంనగర్‌: స్థానిక గౌతమీ జీవకారుణ్య సంఘంలో కొంతకాలంగా జరిగిన ఆర్థిక లావాదేవీలపై విచారణ జరిపించాలని ఆ సంఘ చైర్మన్‌ బర్రే కొండబాబు అన్నారు. సోమవారం ఆశ్రమంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి మూడు నెలలు గడుస్తున్నా ఆశ్రమ నిర్వహణకు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రస్తుత ఈఓ కె.విజయలక్ష్మి ఎవరికీ తెలపకపోవడంపై అభ్యంతరాలు వస్తున్నాయన్నారు. పాలకవర్గం దృష్టిలో పెట్టకుండా ఏకపక్ష నిర్ణయాలను ఈఓ తీసుకోవడం సరికాదన్నారు. బడ్జెట్‌ కేటాయింపులు, రాబడి ఖర్చుల వివరాలపై పలుమార్లు సమాచారం అడిగినా దాటవేత ధోరణి అవలంబించడం సరికాదన్నారు. దేవదాయ శాఖ ప్రస్తుత ఈఓను బదిలీ చేస్తున్న నేపథ్యంలో సంస్థ అకౌంట్లకు సంబంధించిన పూర్తి వివరాలను ట్రస్ట్‌ బోర్డు డైరెక్టర్లందరికీ వివరించాలన్నారు. గౌతమీ జీవకారుణ్య సంఘ నిర్వహణను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్‌, వైఎస్సార్‌ సీపీ నగర కోఆర్డినేటర్‌ డాక్టర్‌ గూడూరి శ్రీనివాస్‌ తదితర పార్టీ పెద్దల సూచించిన విధంగా నడుచుకుంటామన్నారు. సమావేశంలో బోర్డు డైరెక్టర్‌ చొల్లంగి ఏడుకొండలు, తమ్మిశెట్టి ప్రసాద్‌ పాల్గొన్నారు.





క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించాలి

రాజానగరం: చదువుతో పాటు క్రీడలు అవసరమని, ఆ మేరకు విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ పిలుపునిచ్చారు. మండలంలోని సంపత్‌నగరం రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్‌లో తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన 67వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల ఎస్జీఎఫ్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్‌లో విజేతలకు సోమవారం పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 2036లో దేశంలో ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారన్నారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా క్రీడలను కూడా ఒక పాఠ్యాంశంగా చేర్చనున్నారన్నారు. ఇది క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారికి శుభ పరిణామమని అన్నారు. స్కూల్ చైర్మన్ టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అవకాశాలు కల్పించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఎస్‌ఆర్‌కేవీ స్వామి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఏవీడీ ప్రసాద్, స్కూల్ గేమ్స్ పరిశీలకుడు రాఘవ రెడ్డి (కడప), స్కూల్ డైరెక్టర్ టి.స్వరూపరెడ్డి, ప్రిన్సిపాల్ టీవీడీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీ భరత్‌రామ్

సమ సమాజానికి వ్యక్తిత్వ వికాసమే దోహదం

ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం సమ సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శ్రీరామకృష్ణ సేవా సమితి అనపర్తి శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే వ్యక్తిత్వ వికాస సదస్సు–2023ను స్థానిక జీబీఆర్ విద్యాసంస్థల సెమినార్ హాలులో సోమవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దృఢమైన వ్యక్తిత్వం, విలువల ఆచరణే ప్రాధాన్యంగా జీవించడమే వ్యక్తిత్వ వికాసమని అన్నారు. వివేకానందుని భావజాలాన్ని యువత మార్గదర్శకంగా చేసుకుని, మంచి పౌరులుగా, ప్రతిభావంతులైన మానవ వనరుగా సానుకూల దృక్పథంతో ముందుకుసాగాలని హితవుపలికారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజెస్ డైరెక్టర్ స్వామి శితికాంతానందజీ మహరాజ్ మాట్లాడుతూ సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి వివేకానందుని సాహిత్యం అధ్యయన మార్గదర్శకమన్నారు. తొలిరోజు సదస్సులో జీబీఆర్ కళాశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సర్పంచ్ వారా కుమారి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, విద్యాసంస్థల పాలకమండలి సభ్యుడు గొలుగూరి రామారెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎం.దుర్గాప్రసాద్, సమితి ఉపాధ్యక్షుడు తేతలి సుందరరామారెడ్డి, కార్యదర్శులు తాడి చంద్రశేఖర్‌రెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

వైఎస్సార్ పుస్తక నిధికి నోటు పుస్తకాల అందజేత

అనపర్తి: ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పుట్టినరోజు కావడంతో మండలంలోని రామవరం గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఒకరోజు ముందుగానే సోమవారం ఆయనను కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులను కలిసిన గ్రామ సచివాలయానికి చెందిన వివిధ విభాగాల ఉద్యోగులు.. ఎమ్మెల్యే దంపతులు ఏర్పాటు చేసిన వైఎస్సార్ పుస్తక నిధికి రూ.25 వేల విలువైన 800 నోటు పుస్తకాలను అందజేశారు. అనంతరం ఉద్యోగులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే దంపతులు కట్ చేయగా, కృష్ణారెడ్డి ఎమ్మెల్యేకు కేక్ తినిపించారు. తనకు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు పీవీ కృష్ణారెడ్డి, రామ్మోహన్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, డ్వాక్రా యానిమేటర్లు, ఏఎన్‌ఎంలు, వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు

క్లుప్తంగా

భారీగా అయ్యప్ప స్వామి మాలధారణలు



జి.మామిడాడలో అయ్యప్ప మాలధారణ స్వీకరిస్తున్న స్వాములు

పెదపూడి: జి.మామిడాడలోని శ్రీమణికంఠ స్వామి ఆలయంలో సోమవారం సుమారు 200 మంది భక్తులు అయ్యప్ప స్వామి మాలధారణ చేశారు. డీఆర్‌కే రెడ్డి గురుస్వామి పర్యవేక్షణలో భక్తులు మండల దీక్ష స్వీకరించారు. స్వామి వారికి ఆలయ ప్రధానార్చకుడు నంబూద్రి నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి శరణఘోషతో మారుమోగింది. కార్యక్రమంలో గురుస్వాములు గుండాబత్తుల వీరబాబు, ద్వారంపూడి యువరాజారెడ్డి, రమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామప్ప స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి ఎంపీడీఓగా సాయిబాబు బాధ్యతల స్వీకరణ



ఎంపీడీఓ సాయిబాబు

పెదపూడి: బదిలీపై వచ్చిన వీవీ సాయిబాబు పెదపూడి ఎంపీడీఓగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన రావులపాలెం ఎంపీడీఓగా పనిచేస్తూ సాధారణ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన పి.విజయభాస్కర్ డీఎల్‌డీఓగా పదోన్నతి పొంది, కాకినాడలోని డ్వామా కార్యాలయంలో ఫైనాన్స్ మేనేజర్‌గా బదిలీ అయ్యారు.

నైపుణ్యాలతో లక్ష్య సాధన

రాజానగరం: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు నైపుణ్యాలు ఎంతో అవసరమని గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ ధనరాజ్ అన్నారు. నాంది ఫౌండేషన్, మహీంద్రా సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని, నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పీఆర్‌కే రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామచంద్రన్, నాంది ఫౌండేషన్ ప్రతినిధులు (రిసోర్స్ పర్సన్లు) ఎన్.గణేష్‌కుమార్, ఎన్.తపస్వి తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

మధురపూడి: వచ్చే ఏడాది జనవరి 5, 6, 7 తేదీల్లో గైట్ కళాశాలలో జరిగే అంతర్జాతీయ తెలుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆ మహాసభల సమన్వయకర్త కేశిరాజు రాంప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక సరస్వతీ విద్యా సంస్థలో ఏర్పాటైన ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగబోయే ఈ సభలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలన్నారు. ఇందులో పాల్గొనేవారు నవంబరు 5వ తేదీ లోపుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కోరుకొండ, సీతానగరం, గోకవరం మండలాల్లోని ప్రైవేట్ స్కూళ్ల యజమానులు పెనకటి శివాజీ, గంగాధరరావు, రమణ, అప్పలరాజు తదితరులు పాల్గొని రాంప్రసాద్‌ను సత్కరించారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఇద్దరి ఎంపిక



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రంగంపేట: చంద్రేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం గంటా రమణబాబు సోమవారం తెలిపారు. ఈ నెల 28న కాకినాడ డీఎస్ఏ గ్రౌండ్‌లో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో బాలికల విభాగంలో టి.హేమదుర్గ, బాలుర విభాగంలో కేవీడీ ప్రసాద్ ఎంపికయ్యారని చెప్పారు. సర్పంచ్ జాస్తి వెంకటపద్మావతి, పాఠశాల పీడీ టి.బాపిరాజు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆ విద్యార్థులను అభినందించారు.

ఘనంగా అన్న సమారాధన

బిక్కవోలు: అంబటిపేట శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో సోమవారం ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. దేవీ నవరాత్రుల ముగింపును పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ సమారాధన జరిగింది. సుమారు 9 వేల మంది పాల్గొన్నారు.

నేడు అన్నసంతర్పణ

గోకవరం: గ్రామంలోని దేవీచౌక్ ఆలయం వద్ద మంగళవారం భారీ అన్నసంతర్పణ నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాథశర్మ, శ్రీనివాస్‌శర్మ తెలిపారు. శరన్నవరాత్ర ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కంబాల శ్రీనివాస్ రావు, భక్తులు, గ్రామస్తుల సహకారంతో ఈ అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రజలు పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

సెలూన్ దగ్ధం



దోసకాయలపల్లిలో కాలిపోతున్న సెలూన్

మధురపూడి: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ సెలూన్ దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం.. కోరుకొండ మండలం దోసకాయలపల్లి నంది సెంటర్‌లో కాకరపర్తి పోసుబాబు చాలాకాలంగా సెలూన్ షాపు నిర్వహిస్తున్నాడు. ఆ షాపులో సోమవారం మధ్యాహ్నం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ సంభవించింది. దీంతో లోపలి పరికరాలు, ఇతర సామగ్రి కాలిపోయాయి. సుమారు రూ.లక్ష నష్టం జరిగినట్లు పోసిబాబు వివరించారు.